

# పుస్తకాల ధరలు - షిప్పింగ్, హ్యాండ్లింగ్ ఛార్జీల వివరణ

మొట్టమొదట చెప్పవలసింది ఎ.వి.కె.ఎఫ్.బుక్‌లింక్ వ్యాపార సంస్థ కాదన్న సంగతి. ఎ.వి.కె.ఎఫ్. బుక్‌లింక్ లాభం అపేక్షించే ధనార్జన సంస్థ కాదు. గత పదహారు సంవత్సరాలుగా ఎ.వి.కె.ఎఫ్. తెలుగు సాహిత్య, కళా రంగాలకి చేస్తూ వస్తున్న సేవ ఏమిటో ఎల్లరెరిగినదే. భూమండలంలో తెలుగువారు ఎక్కడున్నా వారికి తెలుగు అక్షరాన్ని అందించాలన్న సదాశయంతో ఎ.వి.కె.ఎఫ్ ఓ బుక్‌లింక్‌ను ఏర్పాటు చేసింది. అందులో లాభనష్టాల ప్రసక్తి అంటూ లేదు కాబట్టి పుస్తకాలను సరసమైన ధరలకే అందించాలన్నది బుక్‌లింక్ సంకల్పం. ఈ సంకల్పానికి విప్రతిపత్తి ఉండదు.

బుక్‌సైట్‌లో పుస్తకాల అంతిమ ధరలను ప్రభావితం చేసే అంశాలెన్నో ఉన్నాయి. మొదటి సంగతేమిటంటే ఎ.వి.కె.ఎఫ్.బుక్‌లింక్‌లో కనిపించే ఏ పుస్తకం ధర అయినా అది పుస్తకం పై నుండే ధరే. రూపాయలను డాలర్ విలువతో లెక్కిస్తే ఆ ధర వస్తుంది. పుస్తకంపై అచ్చయి వుండే ధరను ఎ.వి.కె.ఎఫ్. మార్చదు. కాబట్టి ఆంధ్రదేశంలో ఏ బుక్‌షాప్‌కైనా వెళ్లి మీరు కొనుగోలు చేసే ధరలకే మీరు బుక్‌లింక్ ద్వారా పుస్తకాలను పొందుతారన్నమాట. అయితే పుస్తకాల రవాణా అన్నది ఇక్కడ పుస్తకాల అంతిమ ధరని అంటే పుస్తకం మీ యింటికి చేరే ధరని ప్రభావితం చేస్తుంది. దాన్ని గురించి ఒకటి రెండు మాటలు చెప్పకోవాలి.

పుస్తకాల షిప్‌మెంటుకి అంటే మీ వద్దకు చేర్చడానికి ఎ.వి.కె.ఎఫ్. బుక్‌లింక్ విశ్వసనీయమైన భారత తపాలా శాఖ (ఇండియన్ పోస్టల్ డిపార్ట్‌మెంట్) పై ఆధార పడుతుంది. అది ప్రభుత్వ సంస్థ అన్నది తెలిసిందే. ఎ.వి.కె.ఎఫ్.బుక్‌లింక్ ప్రధానంగా (డిఫాల్ట్ మోడ్) ఎయిర్ మెయిల్ ద్వారానే పుస్తకాలను పంపుతుంది. కాబట్టి అందుకోసం తపాల శాఖ కొంత రుసుము వసూలు చేస్తుంది. అది కిలోకు రూ. 665/- వరకూ ఉంటుంది. ఆ లెక్కన పుస్తకాన్ని ఆర్డరు చేసినవారు ఈ షిప్‌మెంట్ ధరను కూడా చెల్లించవలసి వుంటుంది. ఇందులో ఎ.వి.కె.ఎఫ్.బుక్‌లింక్ అదనంగా వసూలు చేసేదేమీ ఉండదు. ఇంతమాత్రమే కాదు, పుస్తకాలను దూరాలకు పంపాలంటే ప్రత్యేకమైన ప్యాకింగ్ కూడా చేయవలసి ఉంటుంది. దానికి అయ్యే కొద్దిపాటి ఖర్చు కూడా పుస్తకం అంతిమ ధరలో ఇమిడి ఉంటుంది. బుక్‌లింక్‌లో షిప్పింగ్, హ్యాండ్లింగ్ ధరలను విడిగా చూపడం అందుకే. మరొక మాట. కొన్ని పుస్తకాల ధరలు తక్కువగా ఉన్నా షిప్పింగ్ ధరలు ఎక్కువగా ఉన్నాయనీ అంతిమంగా ఎక్కువ చెల్లించవలసి వస్తోందనీ కొందరి ఫిర్యాదు. దీనికి సమాధానం ఏమిటంటే పుస్తకం ధరకీ దీని షిప్పింగ్ ఛార్జీకీ సంబంధం లేదు. పుస్తకం రవాణా ఛార్జీలను ప్రభావితం చేసేది పూర్తిగా పుస్తకంలోని పుటలే. ఆ మాటకొస్తే దాని బరువు మాత్రమే! లాభార్జన దృష్టిలేని కొన్ని సంస్థలు అవి ప్రచురించే పుస్తకాలకు తక్కువ ధరనే నిర్ణయిస్తాయి. ముద్రాపకులు కూడా అయిన కొందరు రచయితల విషయంలోనూ ఇదే జరుగుతుంది. వీరికి తమ భావాల ప్రచారమే ముఖ్యం. కాబట్టి ధరలు తక్కువగా ఉంటాయి. అయితే పుటల

సంఖ్యని బట్టి బరువు, బరువును బట్టి షిప్పింగ్ ఛార్జీలు. పుస్తకం బౌండ్ పుస్తకమయితే ధర మరికాస్త పెరుగుతుంది. ఇలాంటి పుస్తకాలు బుక్‌లింక్‌లో చాలా ఉన్నాయి. సాధారణంగా పుస్తకం ధర, దాని బరువు, దాని షిప్పింగ్ ఛార్జీల నడుమ ఉండే అంతరానికి ఇటీవలే వెలువడి ప్రాచుర్యం పొందిన పెద్ద బాలశిక్షే చక్కని ఉదాహరణ. గాజుల సత్యనారాయణ సంకలనంగా వెలువడిన పెద్ద బాలశిక్ష ధర నూట పదహారు రూపాయిలు. కానీ దానిలోని పుటలు 1036. దానిని హైదరాబాద్ నుండి ఉత్తర అమెరికాలోని ఒక చిరునామాకు ఎయిర్‌మెయిల్ ద్వారా (అంటే ఆర్డరు చేసిన రెండు వారాలలోపు) పంపడానికి భారత తపాలాశాఖ వారు వసూలు చేసే పోస్టల్ రుసుము 680 రూపాయలు. కారణం ఈ పుస్తకం పార్సిల్ బరువు 1250 గ్రాములు ఉంటుంది గనక. ప్యాకింగ్, హ్యాండ్లింగ్ ఛార్జీలకు గాను మరికొంత ఖర్చవుతుంది. వెరసి పెద్ద బాలశిక్షను అమెరికాకు ఎయిర్‌మెయిల్ ద్వారా తెప్పించుకోవడానికి షిప్పింగ్‌కే 705 రూపాయల దాకా ఖర్చు అవుతుంది. అన్ని పుస్తకాలకీ ఇట్లాగే ఉంటుందా అంటే కాదు. కొన్ని పుస్తకాల విషయంలో ఇట్లా జరుగుతుంది. ఇదే పెద్ద బాలశిక్షని భారతదేశంలోని మీ బంధువులెవరికైనా బుక్‌లింక్ ద్వారా బహుమతిగా పంపదలచుకొంటే షిప్‌మెంట్ కింద రూ. 100/- మాత్రమే ఖర్చవుతుంది.

తిరుమల తిరుపతి దేవస్థానం (టి.టి.డి) వారి పుస్తకాల ధరలూ ఇట్లాగే తక్కువగా ఉంటాయి. కవిత్రయ విరచిత శ్రీమదాంధ్రమహాభారతము దీనికొక మంచి ఉదాహరణ. 1/4 డెమ్మీ సైజులో వేలాది పుటలలో విస్తరించిన బృహద్గ్రంథమది. వాటి ధరలకూ వాటి షిప్పింగ్ ఛార్జీలకూ నడుమ చాలా తేడా ఉంటుంది. ఎప్పుడో పదేళ్ల కిందట ముద్రించిన పాత పుస్తకాల విషయంలోనూ ఇదే జరగడం కద్దు. వాటి ధరలు తక్కువగా ఉంటాయి. పుటలేమో ఎక్కువ. ఇట్లా పుస్తకాల ధరలు, వాటి షిప్పింగ్ ధరల మధ్య నుండే ఈ తేడాలను పాఠకులు గమనించాలన్నదే ఎ.వి.కె.ఎఫ్. విన్నపం.

ఉజ్జాయింపుగా కాకుండా కచ్చితంగా బరువును బట్టి ఇట్లా ధరను నిర్ణయించడం ఎ.వి.కె.ఎఫ్.బుక్‌లింక్‌లో మాత్రమే జరుగుతుంది. అందుకే బుక్‌లింక్ ద్వారా తెప్పించుకునే పుస్తకాలు సరైన ధరకు లభిస్తాయి. ఎక్కువ పుస్తకాలను గనక ఆర్డరు చేస్తే బట్వాడాలో లభించే రాయితీని ఎ.వి.కె.ఎఫ్.బుక్‌లింక్ పాఠకులకే అందిస్తుంది. ధరల విషయంలో ఎ.వి.కె.ఎఫ్. బుక్‌లింక్‌కు మరో బుక్‌సైట్‌తో పోలికే లేదు. పోటీ కూడా లేదు.

ఇంకో విషయమేమిటంటే, ఎ.వి.కె.ఎఫ్.బుక్‌లింక్ పుస్తక హక్కుదారులైన రచయితలకు చెల్లించే మొత్తం కూడా ఎక్కువ. పుస్తక విక్రయ ప్రపంచంలో కమిషన్లు మామూలు. కాని ఎ.వి.కె.ఎఫ్. త్రికరణశుద్ధిగా లాభార్జన దృష్టిలేని సాహితీ సాంస్కృతిక సంస్థ.